వైభవానికి విఘాతం కలిగిస్తే ఊరుకోం

- రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పులపై జనగామ జిల్లా ఉద్యమకారుల ఆగ్రహం
- రాజముద్రలో కళాతోరణం, చార్మినార్ తొలగింపునకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు
- మార్పు జరిగితే మరో ఉద్యమానికి సిద్ధం
- విలేకరుల సమావేశంలో జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్ల ధ్వజం

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు భాగ్యలక్ష్మి, పోకల జమున

జనగామ, మే 31 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అధికారిక రాజముద్రలో కాకతీయుల కళాతోరణం, చార్మినార్ చిహ్నాలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై జనగామ జిల్లా ఉద్యమకారులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజముద్రలో మార్పు జరిగితే తెలంగాణ ఉద్యమకారులుగా తామంతా కాంగ్రెస్ పాలనపై మరో ఉద్యమానికి సిద్ధమని హెచ్చరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గద్దల నర్సింగరావు మాట్లాడారు. రాజముద్రలో ఉన్నవి రాచరికపు ఆనవాళ్లు కావని, తెలంగాణ సంస్కృతికి, చరిత్రకు, పౌరుషానికి ప్రతిబింబాలని గుర్తుచేశారు. తెలంగాణ అస్థిత్వాలని, భావోద్వేగంతో కూడిన ఆత్మగౌరవానికి ప్రతీకలకు రాచరికపు ఆనవాళ్లను జోడించడం కాంగ్రెస్ పాలకుల సంకుచితత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణ చరిత్ర వైభవానికి విఘాతం కలిగించేలా ఎలాంటి మార్పులు చేసినా ఊరుకోబోమంటూ హెచ్చరించారు. రాష్ట్ర గేయం 'జయజయహే తెలంగాణ'లోనూ చరణాలను తొలగించే ప్రయత్నాన్ని తూర్పారబట్టారు. కాకతీయుల ఆనవాళ్లను రాచరికపు కోణంలో చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి జనరంజక పాలనను, వారి గుర్తులుగా ఉన్న గొలుసుకట్టు చెరువులను మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు. ఉద్యమాలే ఊపిరిగా ఉండే తెలంగాణ సమాజం ఇలాంటి కుట్రలపై పోరాడుతుందని స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో పోటీపడలేకపోతున్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసేలా ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ అంటేనే చారిత్రాత్మక చార్మినార్ కట్టడం, కాకతీయ శిలాతోరణమని, ఈ రెండూ లేకుండా తెలంగాణ కొత్త లోగోను రూపొందించడం అత్యంత దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎస్‌ను టీజీగా మార్చినంత మాత్రాన రేవంత్‌రెడ్డి ఒరగబెట్టేదేమీ లేదని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఆయన ప్రజల ఆకాంక్షలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తుండడం నీచమని మండిపడ్డారు. తెలంగాణ మూలాలను, కీర్తిని మరిచి పాలన చేయడం దారుణమని, కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని భవిష్యత్ తరాలు మరిచిపోవాలనే కుట్రతోనే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర లోగో మార్చాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ మకుటాలైన కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను తొలగించడం ద్వారా వందల ఏళ్ల కిందటి చరిత్రను తెలుసుకోకుండా రాజకీయ, వ్యక్తిగత కక్షతో చిహ్నాలను మార్చాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఇలాంటి పనికిమాలిన ఆలోచనలు మానుకొని ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420హామీల అమలుపై దృష్టి సారించి మన్ననలు పొందాలని హితవుపలికారు.

మహిళలు నెలకు రూ.2,500కోసం ఎదురుచూస్తున్నారని, పెళ్లిళ్లు చేసుకున్న ఆడబిడ్డలు ఆరునెలలైనా అందని కల్యాణలక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం కోసం ఆశపడుతున్నారని, రైతులు రూ.2లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15వేల రైతు భరోసా కోసం, ధాన్యంపై రూ.500బోనస్ కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, వాటిని అమలు చేసి చూపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే ముగింపు వేడుకలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 3న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనగామలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం ఆస్పత్రులు, అనాథ శరణాలయాల్లో పాలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గౌస్, కందుకూరి ప్రభాకర్, ఉడుగుల నర్సింహులు, జూకంటి శ్రీశైలం, ఉల్లెంగుల సందీప్, ప్రవీణ్‌కుమార్, ఎడ్ల రాజు పాల్గొన్నారు.

నర్మెటలో ఫర్టిలైజర్ షాపు తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్

పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి

నర్మెట, మే 31: మండలంలో పాఠశాలల వసతుల కల్పన, మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు, 17 పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష ఆయన మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి చేయాలన్నారు. మాన్‌సింగ్‌తండాలో ప్రభుత్వ కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి పనులను పరిశీలించారు. నర్మెటలోని శివ శంకర్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని ఆదేశించారు. నిత్యం తనిఖీలు చేపట్టాలని, కల్తీ విత్తనాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. నర్మెట గ్రామ పంచాయతీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వ్యవసాయశాఖ అధికారి సంతోషి, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో అరవింద్, మండల నోడల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

దేవరుప్పుల, మే 31 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాలలపై ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ మండల నోడల్ ఆఫీసర్ ఉపేందర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జూన్ 3నుంచి 19 వరకు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యతోపాటు వసతులను తల్లిదండ్రులకు వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనలతోపాటు ఉచిత భోజనం, యూనిఫారాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత విద్య అందిస్తారని, అర్హులైన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. అంగన్‌వాడీల్లోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలన్నారు. విద్యా హక్కు చట్టంపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కాగా, గ్రామాల్లోని పాఠశాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల పేర జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. నీటి వసతి, విద్యుత్ సదుపాయం, టాయ్‌లెట్లు, తరగతి గదుల్లో ఫర్నీచర్‌పై హెచ్ఎంలను ఎంపీడీవో, ఎంఎన్‌వోలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పనులు ఉంటే ఈ వారంలో పూర్తి చేయాలన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ సుధాకర్, ఏపీఎం వెంకట్‌రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోలి రవీందర్‌రెడ్డి, సీఆర్‌పీ యాకస్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

దేవరుప్పుల : పుస్తకాలను అందజేస్తున్న లక్ష్మణ్‌రావు

దేవరుప్పుల, మే 31: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్‌రావు అన్నారు. పెదమడూరులోని ఆదర్శ గ్రంథాలయానికి పోటీ పరీక్షల నిమిత్తం శుక్రవారం పుస్తకాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన లైబ్రరీ యాత్రలో భాగంగా తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. పెదమడూరులో 30ఏళ్లుగా గ్రంథాలయాన్ని నడుపుతున్న ఆదర్శ యువజన సంఘాన్ని అభినందించారు. లక్ష్మణ్‌రావుతోపాటు కార్యదర్శి రవికుమార్, సభ్యుడు శ్రీనివాస్ గ్రంథాలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఆదర్శ గ్రంథాలయ నిర్వాహక బృందం ఆకవరం కృష్ణారెడ్డి, నాయకపు శ్రీనివాస్, రుద్రోజు పురుషోత్తం, కన్న రవి, దుబ్బ జగదీశ్వర్, పోకల రాము ఉన్నారు.

గ్రంథాలయాలను పరిరక్షించుకోవాలి

పాలకుర్తి : గ్రామీణ గ్రంథాలయాలను కాపాడుకోవాలని తెలంగాణ గ్రంథాలయ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణరావు అన్నారు. తెలంగాణ గ్రంథాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలో బమ్మెర పోతన గ్రంథాలయాన్ని కార్యదర్శి సీహెచ్ రవికుమార్‌తో కలిసి సందర్శించారు.

పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. దాతల సాయం తో గ్రంథాలయానికి ఫర్నిచర్‌ను అందిస్తామన్నారు. సభ్యులు శ్రీనివాస్, గ్రంథాలయ నిర్వాహకుడు దేవసాని ఉపేందర్, సుడిగెల సోమయ్య స్థానిక యువత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, MOHAMMED KHAJA SHAMSUDDIN GULRAIZ, S/o. MD KHAJA MOINUDDIN, R/o. H.No. 7-7-131, Ujili base, Hanamkonda, Warangal-Hanumakonda - 506011, T.S., India, have Changed my name to MD KHAJA SHAMSUDDIN and solemnly declare. NTW-00

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-327724

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

పూజలు చేస్తున్న ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి దంపతులు

ఝాన్సీరెడ్డి పూజలు

పాలకుర్తి, మే 31: పాలకుర్తిలోని స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

జనగామ చౌరస్తా, మే 31: ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. జనరల్ విభాగంలో రసాయనశాస్త్రం, కామర్స్ పరీక్షకు 844 మంది, ఒకేషనల్‌కు 5 మంది కలిపి మొత్తం 849 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి (డీఐఈవో) కే ఆంజనేయరాజు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 65 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నిర్వహించిన సెకండ్ ఇయర్ జనరల్ విభాగంలో రసాయనశాస్త్రం, కామర్స్ పరీక్షకు 371 మంది, ఒకేషనల్ పరీక్షకు 10 మంది కలిపి మొత్తం 381 మంది విద్యార్థులు హాజరుకాగా, 24 మంది జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆంజనేయరాజు వెల్లడించారు.

'మార్క్సిజంతోనే సమసమాజం సాధ్యం'

సమావేశంలో మాట్లాడుతున్న అబ్బాస్

స్టేషన్ ఘనపూర్, మే 31: మార్క్సిజంతోనే సమాజంలో దోపిడీ పీడన అంతమవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ అన్నారు. శుక్రవారం సీపీఎం జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు స్టేషన్ ఘనపూర్‌లోని ఐ కన్వెన్షన్‌లో రెండు రోజులపాటు జరుగుతున్నాయి. ఈ శిక్షణ తరగతులకు సీపీఎం స్టేషన్ ఘన్‌పూర్ మండల కార్యదర్శి మునిగెల రమేశ్, ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, సింగారపు రమేశ్ పాల్గొన్నారు.

'ఉద్యమకారులను గుర్తించాలి'

భీమ్‌రాజ్

జనగామ చౌరస్తా, మే 31 : తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని జిల్లా కేంద్రానికి చెందిన వంగ భీమ్‌రాజ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అమరుల కుటుంబాలతోపాటు ఉద్యమకారులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించడంతోపాటు అర్హులకు ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని పేర్కొన్నారు. జైలు జీవితం గడిపిన వారికి సముచిత ప్రాధాన్యం కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులుగా అవకాశం కల్పించాలన్నారు.

'అధిక చార్జీలు వసూలు చేయొద్దు'

నర్మెట/కొడకండ్ల, మే 31: తహసీల్దార్లు శుక్రవారం మీ సేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ధేశించిన దానికంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీసేవ కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేస్తే 1100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. తహసీల్దార్ నంబర్ కూడా అన్ని మీసేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. చార్జీల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. నర్మెట తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ సాయిబాబు, సిబ్బంది ఉన్నారు. కొడకండ్ల మండల కేంద్రంలోని శ్రీనిధి టెక్నాలాజీ, కావేరి ఎంటర్‌ప్రైజెస్ మీ సేవ కేంద్రాలను తహశీల్దార్ అంజయ్య తనిఖీ చేశారు. ఎక్కువ రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైకుంఠధామం పనుల్లో వేగం పెంచాలి

వైకుంఠధామం పనులను పరిశీలిస్తున్న పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, మే 31: మాడ్రన్ వైకుంఠధామం పనుల్లో వేగం పెంచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ (మూలబావి) ఏరియాలో మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మాడ్రన్ వైకుంఠధామం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్నానపు గదులు, మరుగుదొడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆదేశించారు. వైకుంఠధామం లోపల, వెలుపల రోడ్డు మార్గం పనులు, ప్రహరీకి బిగించే గేట్ పటిష్టంగా ఉండాలని సూచించారు. ఆవరణలో మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ విధానాలపై పోరాడాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

జఫర్‌గఢ్, మే 31 : కేంద్రంలోని మతోన్మాద బీజేపీ విధానాలపై పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సమావేశం ఆదిసాయన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో అనుకున్న సీట్లు సాధించలేకపోతున్నానని ప్రధాని మోదీ సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడని తెలిపారు. రాజ్యాంగాన్ని, ఎలక్షన్ కమిషన్‌ను ఖాతరు చేయడం లేదన్నారు. బీజేపీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో దేశంలో పేదలకు చేసిన మేలు ఏమీలేదన్నారు. కార్పొరేట్ శక్తుల మేలు కొరకే మోదీ ప్రభుత్వం పాటుపడిందన్నారు.కులం పేరుతో, మతం పేరుతో రెచ్చగొడితే దేశం బాగు పడదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, మండల గట్టుమల్లు, మండల కార్యదర్శి జువారి రమేశ్, పెండ్యాల సమ్మయ్య, రడపాక సత్తయ్య, ఎండీ యాకూబ్‌పాషా, ఎండీ జాఫర్, కూరపాటి చంద్రమౌళి, మందబుచ్చయ్య పాల్గొన్నారు.

కులగణన చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బైరి రవికృష్ణగౌడ్

పాలకుర్తి, మే 31: శాస్త్రీయమైన కుల గణన చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గౌడ సంఘం భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2015లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ సామాజిక ఆర్థిక కుల గణన డేటాను బహిరంగపరుస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు. 2018లో అప్పటి హోమ్ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కుల గణన చేస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుత హోం మంత్రిత్వశాఖ 2021 దశాబ్ద జనాభా గణనలో కుల గణన నిర్వహించేందుకు నిరాకరించిందన్నారు. రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ మండల అధ్యక్షుడు సంఘీ వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మంజుల మధుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రాజుగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి

జనగామ రూరల్: బడిబాట సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సంపత్‌కుమార్

జనగామ రూరల్/పాలకుర్తి/జఫర్‌గఢ్, మే 31: జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవోలు శుక్రవారం పిలుపునిచ్చారు. జనగామ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్ మాట్లాడుతూ బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు అందరూ కృషిచేయాలన్నారు. అంగన్‌వాడీల్లో ఉన్న ఐదేళ్ల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. తహసీల్దార్ వెంకన్న, స్పెషల్ అధికారి నరేందర్, ఎస్సై తిరుపతి, లేబర్ అధికారి కుమారస్వామి, మెడికల్ అధికారులు మధుకర్, ప్రవీణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్ప, నజిమున్నీసా పాల్గొన్నారు.

పాలకుర్తి ఎంపీడీవో కార్యాలంలో మండల శాఖ అధికారులతోపాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ఎంపీడీవో రాములు సమావేశం నిర్వహించారు. మండల నోడల్ అధికారి సాయం శోభారాణి, ఇన్‌చార్జి పంచాయతీ అధికారి పుష్పలత, ఎంపీఓ నరేందర్, వడ్లకొండ లక్ష్మీనారాయణ, రాయబారపు అనిల్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జత్కృత, బింగి సంధ్యారాణి పాల్గొన్నారు. జఫర్‌గఢ్ ఎంపీడీవో కార్యాలయంలో మండల నోడల్ అధికారి ఎండీ పర్వేజ్ అధ్యక్షతన సమావేశంలో ఎంపీడీవో సుమన్ మాట్లాడారు. ఎస్సై రవి, మెడికల్ ఆఫీసర్ విష్ణు, మండల సమైక్య కార్యదర్శి రేణుక, ఐకేపీ ఏపీఎం సురేందర్ పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి : అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

పాలకుర్తిలోని గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

పాలకుర్తి రూరల్, మే 31: జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ఫెర్టిలైజర్ షాపు యజమానులు, డీలర్లు స్టాక్ ఉంచాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రోమోర్, ఫెర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తన డీలర్లు, షాపులపై నిరంతరం అధికారులు పోలీసుల పర్యవేక్షణ ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్దే రైతులు కొనుగోలు చేయాలన్నారు. రోజూ ఎంపీఓలు, ఏఈఓలు, డీఏఓలు, ఏడీఏలు కలిసి విత్తన డీలర్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డీలర్లు మూడు రిజిస్టర్లను మెయింటేన్ చేయాలన్నారు. జనగామ డీసీపీ ఆదేశాల మేరకు సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలను బ్లాక్‌లో అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ టీ వెంకటేశం, ఏడీఏ పరశురామ్, ఎస్సై ఎం.లింగారెడ్డి, డీటీ వేణుగోపాల్, ఆర్ఐలు రాకేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

కొడకండ్ల/ లింగాలఘనపురం/ జఫర్‌గఢ్/ బచ్చన్నపేట/ తరిగొప్పుల, మే 31: విత్తన, ఫర్టిలైజర్స్ షాపులను అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. దుకాదారుల లైసెన్సులను చూశారు. రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. కొడకండ్ల మండల కేంద్రంలోని షాపుల్లో తహసీల్దార్ అంజయ్య, ఎస్సై శ్రావణ్‌కుమార్ విత్తనాల స్టాక్ రిజిష్టర్, రికార్డులను పరిశీలించారు. లింగాలఘనపురం మండలంలోని షాపులను తహసీల్దార్ వినయలత, ఏవో వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై చింత రాజు తనిఖీలు చేశారు. నెల్లుట్లలో ఎస్ఎస్ అగ్రిమాల్‌లో రూ.40,608 విలువైన విత్తనాలకు ఎలాంటి ఆధారాలు లేవని గుర్తించారు. ఈ విత్తనాలను అమ్మొద్దని దుకాణదారుడికి నోటీసులు జారీ చేశారు. జఫర్‌గఢ్‌లోని మోహనక్రిష్ణ, వెంకటేశ్వర, గ్రోమోర్ ఫర్టిలైజర్స్ షాపులను వర్ధన్నపేట ఏసీపీ ఏ.నర్సయ్య, తహసీల్దార్ ఆంజనేయులు వ్యవసాయశాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేశారు. రికార్డులు, విత్తనాల ప్యాకెట్లు, రసాయన మందులు, రసాయ న ఎరువులను పరిశీలించారు. జఫర్‌గఢ్ ఎస్సై రవి యాద వ్, ఏఈవోలు ప్రశాంత్, శిరీషా, షాపుల యజమానులు పాల్గొన్నారు. బచ్చన్నపేటలోని శివశంకర్, బాలాజీ, ఆగ్రో స్, మన గ్రోమోర్ తదితర షాపులను తహసీల్దార్ విశాలా క్షి, మండల వ్యవసాయాధికారి విద్యాకర్‌రెడ్డి, పోలీసులు శ్రీనివాస్ తనిఖీలు చేశారు. శివశంకర్ ఫర్టిలైజర్స్ షాపులో పత్తి విత్తనాల ఇన్‌వాయిస్ చూపించకపోవడంతో షాపు యజమానికి నోటీసు అందించారు. తరిగొప్పులలో ఫర్టిలై